https://epaper.manasamajam.com Contact No. 9989788438, 9505285656

# మన సమాజం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

Truth towards the Society

చైర్మెన్ : పార్వతి సురేష్ కుమార్  ఎడిటర్ : పార్వతి రాజేష్ కుమార్

సంపుటి : 02  సంచిక : 70  బుధవారం 15-07-2026  పేజీలు : 4

**రిపోర్టర్స్ కావలెను**

మన సమాజం
Truth towards the Society

మన సమాజం తెలుగు డిజిటల్ దినపత్రికలో
నిఖార్సైన జర్నలిస్టుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు, కథనాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలని కోరుకుంటున్నారా?
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలల్లో పనిచేసేందుకు విలేఖరులు కావలెను...
మీ కలాలకు పదును పెట్టండి.

సంప్రదించవలసిన నెంబర్లు
9989788438, 9505485656.

# కేంద్రంతో సఖ్యతగా..

## రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు.. అభివృద్ధిలో రాజకీయాలకు తావు లేదు

**వాటిని ఎన్నికల వరకే పరిమితం చేయాలి**
**నా సొంత పనుల కోసం ఢిల్లీకి రావట్లేదు**
**ఢిల్లీలో మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**
**వరంగల్ విమానాశ్రయ పనులు ప్రారంభించండి**
**ఆదిలాబాద్ విమానాశ్రయానికి భూ సేకరణ చేస్తాం**
**హుస్సేన్‌సాగర్-ప్రకాశం బ్యారేజీకి సీ ప్లేన్ నడపండి**
**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి రేవంత్ విజ్ఞప్తి**
**ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగానికి అనుమతులు ఇవ్వండి**
**ఫ్యూచర్‌సిటీ-బందరు పోర్టు గ్రీన్‌ఫీల్డ్ రోడ్ మంజూరు చేయండి.. కేంద్ర మంత్రి గడ్కరీకి సీఎం వినతి**




**న్యూఢిల్లీ, జూలై 14:**
రాజకీయాలను కేవలం ఎన్నికల సమయానికే పరిమితం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావివ్వకూడదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. మంగళవారం ఆయన ఢిల్లీలో కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, నితిన్ గడ్కరీలతో భేటీ అయ్యారు. అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడితో కలిసి రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని తాము సంపూర్ణంగా విశ్వసిస్తున్నామన్నారు. "రాజకీయాలు అనేవి ఎన్నికలు వచ్చినప్పుడు ఉంటాయి. ఎవరి ప్రయత్నం వాళ్లు చేసుకుంటారు. కానీ, ప్రస్తుతం అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారంతో ముందుకు వెళు_న్నాయి. ఎక్కడైనా ఆలస్యం జరిగినా, సమాచార లోపం ఉన్నా అది చర్చల ద్వారానే పరిష్కారం అవుతుంది. అందుకే పదేపదే కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిస్తున్నాం" అని రేవంత్‌రెడ్డి చెప్పారు. ముఖ్యమంత్రి పదేపదే ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారంటూ కొందరు గిట్టనివాళ్లు విమర్శిస్తున్నారని..
ఈ విషయాన్ని వారి విచక్షణకే వదిలేస్తున్నానని అన్నారు. తానేమీ సొంత పనుల కోసం ఢిల్లీకి రావడం లేదని, ప్రజల కోసమే వస్తున్నానని స్పష్టం చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అనుమతులపై సోమవారమే రాష్ట్రంలోని అన్ని పార్టీల ఎంపీలను పిలిచి పవర్‌పాయింట్ ప్రెజంటేషన్ ఇచ్చామని గుర్తుచేశారు. వివాదాస్పద రాజకీయ అంశాలను పక్కనపెట్టి, అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, అభివృద్ధి పనులను అడ్డుకునే విమర్శలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యంలో తెలంగాణ భాగస్వామి అవుతుందని రేవంత్ ప్రకటించారు. దేశ జనాభాలో కేవలం 2.5 శాతం ఉన్న తెలంగాణ, దేశ జీడీపీలో 5 శాతం భాగస్వామిగా ఉందని తెలిపారు. ఈ జీడీపీ వాటాను 10 శాతానికి పెంచడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నామని తెలిపారు. అలాగే, ఆర్థిక వృద్ధికి విమానాశ్రయాలు అత్యంత కీలకమని, అందుకే వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ల నిర్మాణాన్ని తక్షణ ప్రాధాన్యంగా తీసుకున్నట్లు రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దీనికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని ప్రశంసించారు. రామ్మోహన్‌తోపాటు ఆయన తండ్రి ఎర్రన్నాయుడితో తనకు ఎంతో అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. మెట్రో అంశంపై చర్చించేందుకు కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీపై ఇంకా స్పష్టత రాలేదని, పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మళ్లీ ఢిల్లీకి వచ్చి, మరికొంతమంది కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి అవసరమైన సహాయ సహకారాలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మిగతా 2లో...

## సింగరేణి మరింత బలోపేతం చేస్తాం..

**కేటీకే 8 ఇంక్లైన్ లో ఏర్పాటు చేసిన సింగరేణి భరోసా యాత్ర"**
**కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి**



**జయశంకర్ భూపాలపల్లి జూలై 14 :**
జిల్లాలోని గణపురం మండలం బస్వరాజ్ పల్లిలో గల కేటీకే 8 ఇంక్లైన్ బొగ్గు గనిలో మంగళవారం నిర్వహించిన సింగరేణి భరోసా యాత్రలో భాగంగా బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు అప్పని శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణిని మరింత బలోపేతం చేస్తాం అని ఈ సందర్భంగా అన్నారు.కేటీకే-8 ఇంక్లైన్ లో సింగరేణి భరోసా యాత్రలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. జిల్లాలోని కేటీకే-8 ఇంక్లైన్ సింగరేణి గని లో ఏర్పాటు చేసిన సింగరేణి భరోసా యాత్ర ను ఎంతో ముందుకు తీసుకువెళ్తామని ఆయన ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా దేశ అభివృద్ధికి ఇంధనంగా నిలుస్తున్న సింగరేణి కార్మికుల కృషి దేశానికి ఎంతో విలువైనదని కొనియాడారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాలు, వైఫల్యాల కారణంగా సింగరేణి కార్మికుల్లో అభద్రతాభావం, ఆందోళన పెరిగిందని అన్నారు. సింగరేణిని దేశంలోనే అత్యంత కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థగా బలోపేతం చేయాల్సిన గత ప్రభుత్వాలు రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకున్నాయని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (ఐవీఫ్) నిధుల వినియోగంపై తెలంగాణ ప్రభుత్వం పూర్తి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ జెన్‌కో,సింగరేణికి చెల్లించాల్సిన సుమారు రూ.9,000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ బకాయిల కారణంగా సంస్థపై అనవసర ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణిని మరింత బలోపేతం చేసి, పారదర్శక పాలనతో కార్మికుల సంక్షేమాన్ని కాపాడుతూ సంస్థను తిరిగి లాభాల బాటలో నడిపిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరపరాజు రామచంద్రరావు మాట్లాడుతూ, సింగరేణి తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటి సంస్థ అని అన్నారు. కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధి కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి,ధన్‌పాల్ సూర్యనారాయణ, వెంకటరమణారెడ్డి,పైడి రాకేష్‌రెడ్డి, రామారావు పటేల్, బీజేపీ రాష్ట్ర, కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి జిల్లా అధ్యక్షులు నిషిధర్ రెడ్డి రాష్ట్ర జిల్లా మండల నాయకులు, బీఎంఎస్ నాయకులు, సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.



## హోర్ముజ్ టోల్ ఫీజుపై వెనక్కు తగ్గిన ట్రంప్

2లో..

## తిరుగుబాటు ఎంపీలకు శివసేన(యూబీటీ) లీగల్ నోటీసులు

2



## వైసీపీ నేత ముద్రగడ పద్మనాభరెడ్డి కన్నుమూత..



**కాకినాడ, జులై 14 :**
వైసీపీ నేత ముద్రగడ పద్మనాభరెడ్డి(73) మృతిచెందారు. అనారోగ్య సమస్యలతో చికిత్సపొందుతూ ఈరోజు (మంగళవారం) సాయంత్రం 6 గంటలకు ఆయన తుది శ్వాస విడిచారు. కిడ్నీ సమస్యలతో గత నెల 16న హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆయన చేరారు. అప్పటి నుంచి అక్కడ ముద్రగడకి చికిత్స జరుగుతోంది. అయితే, ఇవాళ సాయంత్రం పరిస్థితి విషమించడంతో ముద్రగడ పద్మనాభరెడ్డి ప్రాణాలు కోల్పోయారు. కాగా, ముద్రగడ స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి. 1953 జనవరి 22న ఆయన జన్మించారు. 1978లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. తన జీవిత కాలంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా, ఒకసారి ఎంపీగానూ ఆయన పని చేశారు. ముఖ్యంగా కాపు ఉద్యమ నేతగా ఆయనకు మంచి గుర్తింపు లభించింది. ముద్రగడ మృతితో పలువురు వైసీపీ నేతలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# చెప్పాం.. చేస్తున్నాం

## ఐదేళ్లూ విద్యుత్ చార్జీలు పెంచేది లేదు

**మార్చి 31కి పోలవరం తొలి దశ పూర్తి**
**ఆగస్టు 14న ఎడమ కాలువ ద్వారా నీరు**
**36 ప్రాజెక్టులు ప్రాధాన్య క్రమంలో పూర్తి**
**నెలవారీ ఆర్థిక నివేదికలతో మరింత అభివృద్ధి**
**క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే వాస్తవాలు తెలిసేది**
**పీఆర్‌జీఎస్‌తో 100శాతం సమస్యల పరిష్కారం**
**ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం**
**మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌ఓడీలతో భేటీ**



**అమరావతి, జూలై 14**
"ప్రజల సమస్యలు, వాస్తవాలు తెలియాలంటే ఉన్నతస్థాయి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లాలి. వినూత్న ఆలోచనలతో సుపరిపాలనను ప్రజలకు అందించాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మంత్రులు, కార్యదర్శులు, విభాగాల అధిపతులతో (హెచ్‌వోడీ) మంగళవారం సచివాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నెలవారీ ఆర్థిక నివేదికలపై సమీక్షించారు. "ఒక మంచి అధికారి సమస్యను పరిష్కరిస్తే... అద్భుతంగా పనిచేసే అధికారి అసలు సమస్యలనేవే తలెత్తకుండా చేస్తారు"... అనే కోణంలో పనితీరు కనబరచాలని సీఎం సూచించారు. "ప్రభుత్వం మూడో ఏడాదిలోకి అడుగు పెట్టినప్పటికీ విద్యుత్ చార్జీలు పెంచలేదు. ఐదేళ్లపాటు విద్యుత్ చార్జీలు పెంచేదిలేదని చెప్పిన మాటను నిలబెట్టుకున్నాం. ట్రూడౌన్‌ను కూడా అమలు చేస్తున్నాం. పట్టిసీమ నీటితో గోదావరి నుంచి కృష్ణా డెల్టా ఆయకట్టుకు నీరు అందించగలుగుతున్నాం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో జలసంరక్షణ కార్యక్రమాలు చక్కగా జరుగుతున్నాయన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి పోలవరం ప్రాజెక్టు మొదటి దశ పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని తెలిపారు. "ఆగస్టు 14న అనకాపల్లికి పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను విడుదల చేస్తాం. సెప్టెంబరు 1న వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను కూడా జాతికి అంకితం చేస్తాం. రాష్ట్రంలోని 36 ప్రాజెక్టులను ప్రాధాన్య క్రమంలో పూర్తిచేస్తాం" అని ప్రకటించారు. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములై సహకరిస్తున్న అధికారులు, ఉద్యోగులందరికీ అభినందనలు తెలిపారు. అదే సమయంలో... కీలకస్థానాల్లో పనిచేస్తున్న కొందరు అధికారులు అభివృద్ధి నిరోధకులుగా ఉన్నారని, ఇది సరికాదని హెచ్చరించారు.

మిగతా 2లో...

## తెలంగాణలో సర్ గడువును పొడిగించండి

**ఈసీకి మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్, జులై 14:**
తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణ గడువును పొడిగించాలంటూ ఈసీకి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం మంత్రి పొన్నం నేతృత్వంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానా ధికారి సుదర్శన్ రెడ్డిని కాంగ్రెస్ ప్రతినిధుల బృందం కలిసింది. ఈ సందర్భంగా తెలంగాణలో సర్ గడువు పొడిగించాలని కాంగ్రెస్ నేతలు అభ్యర్థించారు. ఓటరు నమోదు ప్రక్రియకు మరింత సమయం ఇవ్వాల న్నారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఓటరు సవరణ ప్రక్రియ నత్తనడకన సాగుతోందన్నారు. హైదరాబాద్‌లో కేవలం 21% ఓటరు సవరణే పూర్తయిందని చెప్పారు. ఇంకా 10 రోజుల గడువు మాత్రమే ఉందన్నారు. అది సరిపోదని.. సర్ గడువును పొడిగించాలని కోరారు. 4,500 పోలింగ్ స్టేషన్లలో ప్రక్రియ నత్తనడకన సాగుతోందని మంత్రి వెల్లడించారు. బూత్ స్థాయి అధికారులు ఇళ్లకు రావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలు సరిగా ఇవ్వడం లేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా తొలగిపోకూడదని చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు పార్టీ క్యాడర్ చురుకుగా పనిచేయాలని సూచించారు. ఓటు లేకపోతే ప్రభుత్వ పథకాలు రావనే ప్రచారం కూడా జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వాసుపత్రుల అభివృద్ధికి కొత్త పాలసీ

**మంత్రి దామోదర రాజ నర్సింహా**



**హైదరాబాద్, జులై14:**
రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి కొత్త పాలసీ తీసుకొస్తున్నట్లు తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. మంగళవారం హైదర్షబాద్ సెక్రటేరి యట్‌లో కొత్తగూడెం జిల్లా ఉన్నతాధికారులతో ఆయన వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. ఐటీడీఏ పరిధిలోని అన్ని ఏరియా ఆసుపత్రుల్లో దశలవారీగా సిటీ స్కాన్ సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. అవసరమైన చోట కొత్త సబ్ సెంటర్లతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీ) ఏర్పాటు చేస్తామని చెప్పారు. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏరియా ఆసుపత్రుల అప్‌గ్రేడ్‌కు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. భద్రాచలం, అశ్వారావుపేట, ఇల్లందులో సిటీ స్కాన్ సేవలకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కొత్తగూడెం సహా అటవీ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జనరేటర్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రతి మండలానికి అంబులెన్స్.. సీహెచ్‌సీ లు, ఏరియా ఆసుపత్రులకూ అంబులెన్స్‌లు కేటాయిస్తామని చెప్పారు. జిల్లాలో కొత్తగా మరో నాలుగు డయాలసిస్ సెంటర్ల మంజూరు చేస్తామని తెలిపారు.

## ఉడాన్ పథకం మరో పదేళ్లు పొడిగిస్తున్నాం: రామ్మోహన్



**ఢిల్లీ, జులై 14**
ఉడాన్ పథకాన్ని మరో పదేళ్లు పొడిగిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. రూ.30 వేల కోట్లతో 100 కొత్త ఎయిర్‌పోర్టులు, 200 హెలిపోర్టులే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. భారత్‌ను ప్రపంచ ఏవియేషన్ హబ్‌గా తీర్చిదిద్దడమే కేంద్ర లక్ష్యమని ఉద్ఘాటించారు. 2028 జూన్ 2వ తేదీ నాటికి వరంగల్ ఎయిర్‌పోర్ట్‌ను పూర్తి చేయడమే తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. మంగళవారం ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుని కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో రామ్మోహన్ మాట్లాడారు. బెస్ట్ ఎయిర్‌పోర్ట్‌గా మామునూరును తీర్చిదిద్దుతామని రామ్మోహన్ పేర్కొన్నారు. తన హయాంలోనే మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులను వేగవంతం చేయాలని తాము నిర్ణయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. బౌండరీ వాల్, రన్‌వే టెండర్లు సిద్ధం చేశామని వెల్లడించారు. 3 నుంచి 4 వారాల్లో టెర్మినల్ భవనం టెండర్లు పిలుస్తామని వివరించారు. కాకతీయ కళావైభవాన్ని ప్రతిబింబించే విధంగా టెర్మినల్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. దేశంలోనే అత్యుత్తమ ఎయిర్‌పోర్ట్‌గా వరంగల్‌ను తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 253 ఎకరాల భూమిని రికార్డు సమయంలో అప్పగించిందని రామ్మోహన్ తెలిపారు. వరంగల్ ప్రాజెక్టులో ఎలాంటి జాప్యం లేదని స్పష్టం చేశారు.

# 18న బిఆర్ఎస్ "యువ సంగ్రామ సదస్సు"విజయవంతం చేయాలి

**- ఎమ్మెల్యే వివేకానంద్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం - నిజాంపేట్ బి అర్ ఎస్ నాయకులు**





**నిజాంపేట్ జులై, 14**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న "యువ సంగ్రామ సదస్సు" విజయవంతం కోసం చేపట్టవలసిన కార్యాచరణపై పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు సభ విజయవంతానికి సంబంధించి పలు సూచనలు, దిశానిర్దేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ హామీని అమలు చేయకుండా నిరుద్యోగ యువత ఆశలను వమ్ము చేసిందని విమర్శించారు. ప్రాజెక్టుల్లో తగినంత నీరు ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు విడుదల చేయకుండా పంటలు ఎండిపోయే పరిస్థితులు సృష్టించి, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు.

**రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమిలేదు:**

గత రెండున్నరేళ్లుగా ఉద్యోగులు, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఎన్నికల సమయంలో మహిళ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, యువజన తదితర వర్గాల పేరుతో 13 డిక్లరేషన్లు ప్రకటించినప్పటికీ, వాటిలో ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు, ఉద్యోగులు, ఆటో కార్మికులు, విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ హామీలపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా వారిపైనే ఒత్తిడి తెచ్చి, కేసుల బెదిరింపులతో భయపెట్టే ధోరణి అవలంబిస్తోందని అన్నారు. ప్రజలు ఇచ్చిన పాలనా కాలంలో ఇప్పటికే సగానికి పైగా పూర్తయిందని, అయినప్పటికీ ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సంక్షేమ పథకాలను కూడా కొనసాగించలేని నిస్సహాయ స్థితిలో ఉంది ఈ అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వం.

**అన్నీ అబద్ధపు హామీలే:**

అబద్ధపు హామీలతో నిరుద్యోగ యువతను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు తెలంగాణ యువత సిద్ధం కావాలి. యువతకు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసి వారి హక్కుల కోసం పోరాడేందుకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటూ పోరాడుతుందని స్పష్టం చేశారు. "కాంగ్రెస్ అంటేనే మోసం – మోసం అంటేనే కాంగ్రెస్" అనే పరిస్థితి ఏర్పడిందన్నారు. 2023 జూలై 18న హైదరాబాద్‌లో ప్రియాంక గాంధీ గారి చేతుల మీదుగా ప్రకటించిన యూత్ డిక్లరేషన్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి అనేక హామీలు ఇచ్చినా, దాదాపు మూడేళ్లు గడుస్తున్నా ఒక్కటీ అమలు కాలేదని అన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని, యువతకు ప్రత్యేక ఆర్థిక సహాయ పథకాలు అమలు చేస్తామని ప్రకటించిన హామీలను కూడా ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు.యూత్ డిక్లరేషన్ పేరుతో రాష్ట్ర యువతను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని "యువ సంగ్రామ సదస్సు" వేదికగా నిలదీస్తామని, ఎన్నికల హామీలను నిరంతరం గుర్తు చేస్తూ ప్రజా పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. అందువల్ల ఈ నెల 18వ తేదీన సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే యువ సంగ్రామ సదస్సుకు రాష్ట్ర నలుమూలల నుంచి యువత, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగం, విద్యార్థి విభాగం ప్రతినిధులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల శాంతిభద్రతలపై సి.ఐ మురళి వినూత్న శైలి



ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం (ది టైమ్స్ ఆఫ్ తెలంగాణ) ముదిగొండ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ సరికొత్త పుంతలు తొక్కుతోంది. ముదిగొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సి.ఐ) మురళి తనదైన శైలిలో శాంతిభద్రతలను పర్యవేక్షిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. కేవలం నేరాల నియంత్రణకే పరిమితం కాకుండా, ప్రజలతో మమేకమవుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు నిలువెత్తు రూపంగా నిలుస్తున్నారు.

**ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు కేరాఫ్ అడ్రస్.**

గతంలో పోలీస్ స్టేషన్ అంటేనే భయపడే పరిస్థితి ఉండేది. కానీ సి.ఐ మురళి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ వాతావరణం పూర్తిగా మారిపోయింది. ప్రజల్లో పోలీస్ స్టేషన్ పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి, బాధితులకు కొండంత అండగా నిలుస్తున్నారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరి సమస్యను ప్రశాంతంగా వింటూ, వారికి తక్షణ న్యాయం జరిగేలా చొరవ చూపుతున్నారు.

**రాత్రి గస్తీ ముమ్మరం.. నేరగాళ్లపై ఉక్కుపాదం.**

మండల పరిధిలోని శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయడానికి సి.ఐ మురళి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో రాత్రి వేళల్లో పోలీసు గస్తీ ని విపరీతంగా పెంచారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచారు.

జూదం, బెల్ట్ షాపులు, గంజాయి వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతూ కఠిన చర్యలు తీసుకుంటున్నారు.

**ప్రజల మాటల్లో.**

గతంలో పోలీస్ స్టేషన్ వెళ్ళాలంటే చాలా భయపడేవాళ్ళం. కానీ ఇప్పుడు సి.ఐ మురళి గారు చాలా స్నేహపూర్వకంగా మా సమస్యలను వింటున్నారు. మాకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగిస్తున్నారు" అని స్థానిక గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

**ముగింపు.**

విధుల పట్ల అంకితభావం, సమాజం పట్ల పూర్తి బాధ్యత గల అధికారి ముదిగొండకు రావడం ఇక్కడి ప్రజల అదృష్టమనే చెప్పాలి. పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచుతూ ముదిగొండ మండలాన్ని ప్రశాంతతకు కేరాఫ్ అడ్రస్‌గా మారుస్తున్న సి.ఐ మురళి నూతన శైలి నిజంగా అభినందనీయం.

# చెప్పాం.. చేస్తున్నాం..

(మొదటిపేజీ తరువాయి)

గత ప్రభుత్వ పాలనలో కొన్ని శాఖల్లో పనితీరు మెరుగ్గా లేకపోవడంతో ప్రజల నుంచి పెద్దఎత్తున అర్జీలు వచ్చాయని ముఖ్యమంత్రి తెలిపారు. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అర్జీలను వేగంగా పరిష్కరించి ప్రజలకు సాంత్వన కలిగించాలి. 100 శాతం సమస్యలు పూర్తిగా పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేయాలి. శెట్టిపల్లి, వట్టిచెరుకూరు, కంగుంది, గుంటుపల్లి లాంటి ప్రాంతాల్లో భూ సమస్యల్ని పరిష్కరించాం. రీసర్వే ప్రక్రియ ద్వారా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రతీ నెలా 9న పంపిణీ చేస్తున్నాం. ఇంకా 72 లక్షల పాస్‌పుస్తకాలను పంపిణీ చేయాల్సి ఉంది. అర్జీల పరిష్కారం కోసం నిబంధనల్లో మార్పులు తీసుకురావడం, లేదంటే చట్టాలను సవరించే అంశంపై విశ్లేషణ చేయాలి. మెరుగ్గా పనిచేస్తే 15 శాతం వృద్ధిరేటు సాధించే అవకాశం ఉంది. పాలన సులభతరం చేసేందుకు రెవెన్యూ వసూళ్లు పెంచుకునేలా కొన్ని ఏఐ టూల్స్ రూపొందించాం. ఈ ఏడాది వివిధ శాఖల్లో 24 శాతం మేర రెవెన్యూ వసూళ్లు పెరిగాయి. జీఎస్డీపీ వృద్ధిరేటు 2017తో పోలిస్తే గత ఏడాదిలో 20 శాతం మేర పెరిగింది" అని చెప్పారు.

**పెట్టుబడుల స్వర్గంగా ఏపీ**

2019–24 మధ్య అన్ని వ్యవస్థలు ఛిన్నాభిన్నమైపోయాయని... ఇప్పుడు సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన కోసం రెండేళ్లుగా సమష్టిగా పనిచేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "ప్రభుత్వ ఆలోచనల్ని అధికార యంత్రాంగం సమర్థంగా అమలు చేసింది. ఆశించిన మార్పులు కొంత వరకు సాధించాం. మరిన్ని రంగాల్లో మరింతగా మెరుగుపడాలి. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా స్వర్ణాంధ్ర–2047 విజన్ రూపకల్పన చేశాం. గత పాలనలో ఏపీపై పారిశ్రామికవేత్తలకు నమ్మకం పోయింది. ఇప్పుడు మార్పు తెచ్చాం. దేశంలోనే అత్యధిక పెట్టుబడులు ఆకర్షించాం. ఏపీ పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానంగా మారింది" అని వివరించారు.

**సమన్వయంతో 2047 లక్ష్యాల సాధన: పీయూష్ కుమార్**

'స్వర్ణాంధ్ర 2047' విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామి ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ స్పష్టం చేశారు. 2047 నాటికి రాష్ట్ర జీఎ?సడీపీ రూ.308 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలకు పెంచేందుకు, ఏటా 15 శాతం కంటే అధిక ఆర్థిక వృద్ధి సాధించే దిశగా కార్యాచరణ కొనసాగుతోందన్నారు. ఈ లక్ష్యాల అమలును పర్యవేక్షించేందుకు 30 సచివాలయ శాఖలు, 87 విభాగాల పరిధిలో 651 కీలక పనితీరు సూచికలు (కేపీఐలు) రూపొందించి డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సేవారంగంలో జీఎస్టీ వసూళ్లు 21.3శాతం, ఐటీ ఎగుమతులు 32.2 శాతం, వాణిజ్య వాహనాల నమోదు 51.6శాతం, దేశీయ పర్యాటకుల రాక 22 శాతం పెరగడం ఆర్థిక కార్యకలాపాల బలోపేతానికి సూచికగా పేర్కొన్నారు. బ్యాంకింగ్, ప్రజావిత్తరంగాల్లో బ్యాంకు రుణాలు 137.6 శాతం, రాష్ట్ర సొంత పన్ను ఆదాయం 18.2 శాతం పెరిగాయని తెలిపారు. మూలధన వ్యయం పెంపు, తయారీ రంగం పునరుద్ధరణ, పరిశ్రమలు వేగంగా ప్రారంభించడం, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పెట్టుబడులు, ఉపాధి కల్పనను వేగవంతం చేయడం ద్వారానే 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యాలను సాధించగలమని స్పష్టం చేశారు.

**స్వర్ణాంధ్ర లక్ష్యాల కోసం..**

నెలవారీ ఆర్థిక నివేదికలు సమీక్షించడం ద్వారా 'స్వర్ణాంధ్ర 2047' అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం సులభమవుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. డేటా ఆధారిత పరిపాలన ద్వారా రియల్ టైమ్ ఫలితాలకు నాంది పలకాలన్నారు. ప్రతి నెలా ఒకసారి కార్యదర్శులు, హెచ్ఓడీల సమావేశం ద్వారా ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షిస్తామని తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**టిపియుఎస్ జిల్లా అధ్యక్షురాలు వాంకుడోత్ జ్యోతి**



**ములుగు జూలై 14**

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిపియూఎస్ జిల్లా అధ్యక్షురాలు వాంకుడో జ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయం వద్ద టిపియుఎస్ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టిపియుఎస్ జిల్లా అధ్యక్షురాలు వాంకుడోత్ జ్యోతి మాట్లాడుతూ 53 శాతం ఫిట్మెంట్ తో పిఆర్ సి అమలు,పెండింగ్ డి.ఎ బకాయిలు,ఏరియర్స్,మెడికల్ బిల్లులు చెల్లింపు,పాత పెన్షన్ ఓపిఎస్ పునరుద్ధరణ,10 వేల టీచర్ పోస్టుల భర్తీ,ఈహెచ్ఎస్ సేవల విస్తరణ,పలు అంశాలను ప్రభుత్వం సమస్యలను పరిష్కారం చేయాలని,ప్రభుత్వం డిమాండ్లు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిపియూఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోని రవీందర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మాకర్ రెడ్డి, జోనల్ ఇన్చార్జి వెంకటరమణారావు, ఉపాధ్యాయులు భద్రన్న,గొల్ల కుమార్, శ్యామ్, బలరాం, సుగుణ,కేజీబీవీ ఉపాధ్యాయులు,పెన్షనర్లు పాల్గొన్నారు.

## హోర్ముజ్ టోల్ ఫీజుపై వెనక్కు తగ్గిన ట్రంప్

**వాషింగ్టన్, జులై 14 :**

హోర్ముజ్‌లో టోల్ ఫీజు విధింపుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెనక్కు తగ్గారు. భారీ వాణిజ్యం, పెట్టుబడుల కోసం తాము గల్ఫ్ దేశాలతో కుదుర్చుకో నున్న ఒప్పందాలతో టోల్ ఫీజును భర్తీ చేయనున్నట్టు చెప్పారు. ఈ మేరకు తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ఒక పోస్టు పెట్టారు. హోర్ముజ్‌లో ఇరాన్ నౌకలపై ఆంక్షలు మాత్రం యథాతథంగా కొనసాగు తాయని అన్నారు. మిగతా దేశాల నౌకల రాకపోకలపై ఎలాంటి ఆంక్షలు ఉండవని స్పష్టం చేశారు. హోర్ముజ్‌కు రక్షణ బాధ్యతలు తీసుకున్న అమెరికా మిలిటరీని ప్రశంసిం చారు. గల్ఫ్ దేశాల పాలకులతో చర్చల అనంతరం టోల్ ఫీజు ప్లాన్‌ను ఉపసంహరించుకున్నట్టు ట్రంప్ చెప్పారు. అమెరికాతో వాణిజ్యం పెట్టుబడుల విషయంలో గల్ఫ్ దేశాలతో భారీ ఒప్పందాలు కుదుర్చుకోనున్నట్టు చెప్పారు. ఇది అమెరికాకు, గల్ఫ్ దేశాలకూ లాభిస్తాయని అన్నారు. ఈ ఒప్పందాల తరువాత అమెరికాలో భారీ స్థాయిలో ఫ్యాక్టరీలు ఏర్పాటవుతాయని అన్నారు. వేల కొద్దీ జాబ్స్ అమెరికన్లకు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. హోర్ముజ్ విషయంలో కీలక పాత్ర పోషించిన మంత్రులు పీటర్ హెగ్‌సెత్ , త్రివిధ దళాధిపతులకు కూడా ధన్యవాదాలు తెలిపారు.

## కేంద్రంతో సఖ్యతగా..

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణలో విమానాశ్రయాలు, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) నిర్మాణాలకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రులను కలిశారు. మామునూరు(వరంగల్), ఆదిలాబాద్ విమానాశ్రయాలను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మించాలని.. ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఢిల్లీలోని పౌరవిమానయాన శాఖ కార్యాలయంలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడితో రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. వ్యూహాత్మకంగా, వాణిజ్యపరంగా వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు ఉన్న మెరుగైన పరిస్థితులను వివరించారు. రైలు, రోడ్డు మార్గాలతో అనుసంధానమై ఉండడంతోపాటు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఇతర పరిశ్రమలతో వరంగల్ కీలక నగరంగా ఉందని తెలిపారు. వరంగల్ విమానాశ్రయంలో ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్), ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే భూ సేకరణ పూర్తి చేసినందున టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని, 2028 జూన్ 2కల్లా పూర్తి చేయాలని కోరారు. కాకతీయ చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా డిజైన్లు ఉండాలని సీఎం కోరగా.. రామ్మోహన్ నాయుడు సుముఖత వ్యక్తం చేశారు. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖ ఎయిర్‌పోర్టుతోపాటు పౌర విమానాశ్రయాన్నీ నిర్మించాలని రేవంత్ కోరారు. రెండు ఎయిర్‌పోర్టులకు అవసరమైన భూమిని సేకరించి ఇస్తామని తెలిపారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌లోనూ ఎంఆర్‌వో, ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు కల్పించాలని కోరారు. వరంగల్, ఆదిలాబాద్ రెండు విమానాశ్రయాల్లోనూ విమాన శిక్షణ సంస్థలు నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, హుస్సేన్ సాగర్ నుంచి ప్రకాశం బ్యారేజీకి సీ ప్లేన్‌లు నడిపే అంశాన్ని పరిశీలించాలని కోరగా.. ప్రతిపాదనలు సమర్పించాలని కేంద్ర మంత్రి సూచించారు.

## తిరుగుబాటు ఎంపీలకు శివసేన(యూబీటీ) లీగల్ నోటీసులు

**న్యూఢిల్లీ, జులై 14:**

శివసేన తిరుగుబాటు ఎంపీలకు ఆ పార్టీ సీనియర్ నేత అరవింద్ సావంత్ లీగల్ నోటీసులు జారీ చేశారు. శివసేన ఒరిజినల్ పార్టీ అని స్పష్టం చేశారు. పార్టీ అనుమతి లేకుండా వీరి విలీనం సాధ్యం కాదని ఆ నోటీసుల్లో ఆయన వివరించారు. ఉద్ధవ్ ఠాక్రే పార్టీ గుర్తుపై గెలిచి ద్రోహం చేశారంటూ తిరుగుబాటు ఎంపీలపై అర్వింద్ సావంత్ మండిపడ్డారు. షిండే వర్గంలో వీరి విలీనం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. షిండే వర్గంలో చేరిన ఎంపీలు ఓం ప్రకాష్ నింబాల్కర్, సంజ య్ జాదవ్, నాగేష్ అష్టికర్, సంజయ్ దేశ్‌ముఖ్, సంజయ్ దినా పాటిల్, వాక్‌చౌరేల కు నోటీసులు పంపారు. మరో వైపు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను శివసేన పార్టీ ఆశ్రయిం చింది. షిండే వర్గంలో వీరి విలీనాన్ని ఆమోదిం చవద్దని విజ్ఞప్తి చేసింది. 10వ షెడ్యూల్ (ఫిరాయింపుల నిరోధక చట్టం) ప్రకారం కేవలం ఎంపీలకు మాత్రమే విలీనం చేసే అధికారం లేదని ఉద్ధవ్ సేన లీగల్ సెల్ వాదిస్తోంది. ఈ పార్టీకి చెందిన ఆరుగురు లోక్‌సభ సభ్యులపై తీవ్ర చర్యలు తీసుకునేం దుకు శివసేన (ఖదీ) కేంద్ర కార్యాలయం మాతోశ్రీ సిద్ధమైంది. ఆ పార్టీ అంతర్గత వివాదంతో.. మహారాష్ట్ర రాజకీయాలు మరో సారి వేడెక్కాయి. లోక్‌సభలో శివసేన కి మొత్తం తొమ్మిది మంది ఎంపీలు ఉన్నారు. వారిలో ఆరుగురు పార్టీ ఫిరాయించారు. దీంతో ఆ పార్టీ బలం కేవలం 3 స్థానాలకి పరిమితమైంది. ఈ అంశంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తీసుకోబోయే నిర్ణయంపై దేశవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.

# పదేళ్లుగా బిఆర్ఎస్.. మూడేళ్లుగా కాంగ్రెస్ దోపిడీ...

**వేల కోట్లలో బొగ్గు స్కాం.**

**సిరుల గని చీకటి పాలు..**

**తాడిచెర్ల గనితో కొత్త శోభ..**

**బిఆర్ఎస్, కాంగ్రెస్ దొందు దొందే...**

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి..**





**రామకృష్ణాపూర్, జూలై 14, (మన సమాజం):** రాష్ట్రాన్ని పదేళ్లుగా బిఆర్ఎస్ పార్టీ, మూడేళ్లుగా కాంగ్రెస్ పార్టీ దోచుకుంటుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సింగరేణి భరోసా యాత్రలో భాగంగా మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఎమ్మెన్నార్ గార్డెన్ లో మంగళవారం ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు. సింగరేణిని ఆగం చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు బొగ్గు గనులు, కార్మికుల శ్రేయస్సుపై మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. 25 వేల కోట్ల రూపాయలను బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుంటే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 27 వేల కోట్ల రూపాయలను దండుకుందని మండిపడ్డారు. తాడిచెర్ల టు గనికి కేంద్ర ప్రభుత్వం సహకారంతో పురుడు పోస్తే రాష్ట్ర కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తాడిచెర్ల 2 గనితో సింగరేణికి పూర్వ వైభవం రావడంతో పాటు వందలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని హర్షం వ్యక్తం చేశారు. సిరుల గని చీకటి పాలు అయిందని తాడిచెర్ల గనితో సింగరేణిలో కొత్త శోభను సంతరించుకోనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ దొందు దొందే అనే తీరుగా వ్యవహరిస్తున్నాయన్నారు.. రక్తం చిందించే కార్మికుల కష్టాన్ని తెలిపే విధంగా విధి నిర్వహణలో ఉండే కార్మికుల దుస్తులతో ప్రత్యక్షమైన కిషన్ రెడ్డిని చూసి కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

**కోట్లలో బొగ్గు స్కాం.. ఎంపి ఈటెల రాజేందర్.**


గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దోచుకున్నది సరిపోదు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తరహాలో వేల కోట్లలో బొగ్గు స్కాం చేస్తుందని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ మండిపడ్డారు. రెక్కలు ముక్కలుగా కష్టం చేస్తూ రాష్ట్రానికి వెలుగు పంచుతున్న కార్మికుల సొమ్మును రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాయం చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ చీకటి ఒప్పందంతోనే సింగరేణి నష్టాలలోకి వెళ్లిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను, సింగరేణి కార్మికులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును రాష్ట్ర ప్రజానీకం గమనిస్తుందని, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కమలం వికసించడం ఖాయమని ధీమావ్యక్తం చేశారు.

**కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు..**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు..**




కేంద్ర ప్రభుత్వం నిధులతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు అన్నారు. తాడిచెర్ల బ్లాక్ 2 గనితో సింగరేణి లాభాల్లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రహదారుల విస్తరణ, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ, రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలకు నిధులను కేటాయించింది కేంద్ర ప్రభుత్వం అని గుర్తు చేశారు. పదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం మూడేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారంతో రాష్ట్ర ప్రజలు ఆందోళనలో ఉన్నారని రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ అధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. ఈ సింగరేణి భరోసా యాత్రలో ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్, కాటిపల్లి వెంకటరమణారెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి రఘునందన్, నగునూరి వెంకటేశ్వర్, దుర్గం అశోక్, గోమాస శ్రీనివాస్, గోనె శ్యాంసుందర్రావు, అందుగుల శ్రీనివాస్ ఆరుముల్ల పోశం, ధన సింగ్, వేముల అశోక్, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# ఏళ్ల పగ.. నాలుగు ప్రాణాలు బలి

**- తల్లిదండ్రులను చంపిన ఏనుగు.. - మళ్లీ కోడలు, మనవడిపై దాడి**



**చిత్వాన్, జూలై 14**

నేపాల్‌లో ఓ ఏనుగు ఒకే కుటుంబాన్ని వరుసగా లక్ష్యంగా చేసుకుని నాలుగు ప్రాణాలను బలిగొన్న విషాద ఘటన కలచివేస్తోంది. చిత్వాన్ జాతీయ ఉద్యానవనం సమీపంలో నివసించే శనిచర బోటే కుటుంబంపై 'ధ్రుబే' అనే అడవి ఏనుగు రెండు దశాబ్దాల వ్యవధిలో రెండుసార్లు దాడి చేసి ఒకే కుటుంబానికి చెందిన నలుగురిని చంపింది. ఈ ఘటన నేపాల్‌లో మానవ–వన్యప్రాణుల ఘర్షణ తీవ్రతను మరోసారి వెలుగులోకి తీసుకొచ్చింది. 2012 డిసెంబర్‌లో మాడి ప్రాంతంలో శనిచర బోటే తల్లిదండ్రులపై ధ్రుబే ఏనుగు దాడి చేసి వారిని చంపేసింది. ఆ ఘటనతో తీవ్ర భయాందోళనకు గురైన కుటుంబం ఇక అక్కడ ఉండడం సురక్షితం కాదని భావించి తమ నివాసాన్ని మార్చుకుంది. రాప్తి నదిని దాటి దాదాపు తొమ్మిది మైళ్ల దూరంలో ఉన్న జగత్‌పూర్‌కు వెళ్లి కొత్త జీవితం ప్రారంభించింది.ఏళ్ల తరబడి ఎలాంటి ప్రమాదం లేకపోవడంతో ఇక తమకు ముప్పు తప్పిందని కుటుంబ సభ్యులు భావించారు. అయితే ఈ నెల ప్రారంభంలో అదే ధ్రుబే ఏనుగు జగత్‌పూర్‌కు చేరుకుని శనిచర ఇంటిపై దాడి చేసింది. ఈ ఘటనలో ఆయన 25 ఏళ్ల కోడలు ఆషికా బోటే, నాలుగేళ్ల మనవడు భరత్ బోటే అక్కడికక్కడే మృతి చెందారు. ఒక్కసారిగా మరోసారి కుటుంబం విషాదంలో మునిగిపోయింది. ఈ ఘటనపై శనిచర బోటే ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రాణాలు కాపాడుకోవడానికి నది దాటి చాలా దూరం వెళ్లాం. ఇక ప్రమాదం ఉండదనుకున్నాం. కానీ ఇన్ని సంవత్సరాల తర్వాత అదే ఏనుగు మమ్మల్ని వెతుక్కుంటూ వచ్చి నా కోడలు, మనవడిని బలిగొంది. ఇప్పుడు ఎక్కడికి వెళ్లినా భయం వెంటాడుతోంది" అని కన్నీటి పర్యంతమయ్యారు.చిత్వాన్ జాతీయ ఉద్యానవన అధికారుల వివరాల ప్రకారం ధ్రుబే నేపాల్‌లో అత్యంత ప్రమాదకరమైన అడవి ఏనుగుల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. 2010 నుంచి ఇప్పటివరకు ఈ ఒక్క ఏనుగు దాడుల్లో మొత్తం 25 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. తాజా ఘటనకు ముందు 23 మంది మృతి చెందగా, జగత్‌పూర్‌లో జరిగిన తాజా దాడితో ఆ సంఖ్య 25కు చేరిందని తెలిపారు. ఈ ఏనుగు కదలికలను పర్యవేక్షించేందుకు అటవీ శాఖ 2016 నుంచే ప్రత్యేక చర్యలు చేపట్టింది. ట్రాకింగ్ కాలర్ అమర్చడం, తరువాత 2020, 2023లో దానిని మార్చడం వంటి చర్యలు తీసుకున్నప్పటికీ, దాని దాడులను పూర్తిగా అడ్డుకోలేకపోయింది. అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం, మానవ నివాసాలు అటవీ ప్రాంతాలకు విస్తరించడం వల్ల ఇలాంటి మానవ––వన్యప్రాణుల ఘర్షణలు పెరుగుతున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన అటవీ సంరక్షణతో పాటు ప్రజల భద్రతకు మరింత సమన్వయంతో కూడిన చర్యలు అవసరమని మరోసారి స్పష్టం చేసింది.

## మహిళా న్యాయమూర్తిపై

# వృద్ధురాలి చేతబడి..

**సీటుపై తెల్ల ఆవాలు చల్లి..**

ఓ కేసులో తనకు అనుకూలంగా తీర్పు రావాలన్న ఉద్దేశంతో 65 ఏళ్ల ఓ వృద్ధురాలు పిచ్చి పనికి తెరతీసింది. మహిళా న్యాయమూర్తిపై చేతిబడికి పూనుకుంది. కోర్టులో మహిళా న్యాయమూర్తి కూర్చునే సీటుపై చేతబడికి సంబంధించిన కార్యకలాపాలు చేసింది. సీసీటీవీ కెమెరాల కారణంగా ఆమె చేసిన పని వెలుగులోకి వచ్చింది. పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. ఈ సంఘటన కర్ణాటకలో ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. చిక్కబళ్లాపూర్‌కు చెందిన మంజుల అనే వృద్ధురాలికి సంబంధించిన కేసు 'ఫస్ట్ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ అండ్ కోర్ట్ ఆఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు'లో నడుస్తోంది. తీర్పు తనకు అనుకూలంగా రావాలన్న ఉద్దేశంతో మంజుల ఓ పిచ్చి పనికి తెరతీసింది. కొద్దిరోజుల క్రితం కోర్టులోని మహిళా న్యాయమూర్తి సీటుపై తెల్ల ఆవాలు చల్లి చేతబడి చేసింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. కోర్ట్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మంజులను అదుపులోకి తీసుకుని విచారించారు. అనంతరం ఆమెను కోర్టులో హాజరుపర్చగా.. కోర్టు ఆమెకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఇక, ఈ సంఘటనపై పోలీసు ఉన్నతాధికారులు మీడియాతో మాట్లాడుతూ.. 'రెండు రోజుల క్రితం నిందితురాలు న్యాయమూర్తి సీటుపై తెల్ల ఆవాలు చల్లుతున్న దృశ్యాలు సీసీటీవీలో రికార్డు అయ్యాయి' అని అన్నారు.

# వేదికపై భావోద్వేగ క్షణం

**2,144 మందికి నియామక ఉత్తర్వులు**

**వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్**




**చెన్నై, జూలై 14:** తమిళనాడు రాజధాని చెన్నైలో నిర్వహించిన వైద్యారోగ్య శాఖ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో హృదయాన్ని హత్తుకునే సంఘటన చోటుచేసుకుంది. నియామక పత్రం అందుకునేందుకు వేదికపైకి వచ్చిన ఓ జూనియర్ వైద్యుడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్‌ను చూసి భావోద్వేగానికి గురయ్యాడు. "మిమ్మల్ని ఒక్కసారి కౌగిలించుకోవచ్చా?" అని అడగగా, ముఖ్యమంత్రి చిరునవ్వుతో అంగీకరించారు. ముఖ్యమంత్రి అనుమతి ఇవ్వడంతో ఆ యువ వైద్యుడు ఆనందంగా ఆయనను కౌగిలించుకుని తన నియామక పత్రాన్ని స్వీకరించాడు. ఈ దృశ్యాన్ని అక్కడ ఉన్నవారు చప్పట్లతో అభినందించగా, కార్యక్రమంలో పాల్గొన్న పలువురు చిత్రీకరిం చిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వైరల్ అవుతోంది. చెన్నైలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తమిళనాడు వైద్యారోగ్య శాఖలో కొత్తగా ఎంపికైన మొత్తం 2,144 మందికి నియామక ఉత్తర్వులు అందజేశారు. వీరిలో 751 మంది సహాయ వైద్య అధికారులు, 1,393 మంది ఆరోగ్య పరిశీలకులు ఉన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ముఖ్యమంత్రి స్వయంగా నియామక పత్రాలు అందించి అభినందించారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత జోసెఫ్ విజయ్ ప్రజలకు మరింత చేరువయ్యేలా వ్యవహరిస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. అధికారిక కార్యక్రమాల్లో కూడా అభ్యర్థులు, ప్రజలతో ఆప్యాయంగా మెలగడం ఆయన ప్రత్యేకతగా మారింది.గతంలో కూడా ఓ గర్భిణి అభ్యర్థి వేదికపైకి రావడానికి ఇబ్బంది పడుతుండగా, ముఖ్యమంత్రి స్వయంగా వేదిక దిగివెళ్లి ఆమెకు నియామక పత్రం అందించి ప్రశంసలు పొందారు. తాజా ఘటనతో మరోసారి ఆయన మానవీయ కోణం వెలుగులోకి వచ్చింది. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పటికీ సాదాసీదాగా, ఆప్యాయంగా వ్యవహరించడం పట్ల అభిమానులు, ప్రజలు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు. జూనియర్ వైద్యుడు ముఖ్యమంత్రిని కౌగిలించుకున్న వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారి విస్తృతంగా చర్చనీయాంశమవుతోంది.

# మోదీజీ.. కేతన్‌ను హత్య చేసిన వారిని వదిలిపెట్టొద్దు..

**రాఖీ అగర్వాల్ భావోద్వేగ లేఖ..**



**మహారాష్ట్ర:** పుణెలోని లోహగడ్ కోట వద్ద రియల్టర్ కేతన్ అగర్వాల్ హత్య ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. వివాహం ఇష్టం లేకపోవడంతో సియా గోయల్ తన ప్రియుడు చేతన్ చౌదరితో కలిసి కాబోయే భర్త కేతన్‌ను హత్య చేసింది. ఈ కేసులో విచారణ కొనసాగుతున్న కొద్దీ పోలీసులకు నివ్వెరపోయే విషయాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. అయితే, తమకు న్యాయం చేయాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోదీకి కేతన్ తల్లి రాఖీ అగర్వాల్ తాజాగా ఓ భావోద్వేగ లేఖ రాశారు. కేసు విచారణను వేగవంతం చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని లేఖలో ఆమె విజ్ఞప్తి చేశారు. 'మోదీజీ.. నేను ఓ తల్లిని మాత్రమే. నాకు సానుభూతి అవసరం లేదు. ఎలాంటి ప్రత్యేక సహాయం కూడా కోరడం లేదు. నా కుమారుడిని చంపిన వారికి చట్టం ప్రకారం కఠినమైన శిక్ష పడేలా చేసి న్యాయం చేయండి. ఈ కేసులో విచారణను వేగంగా పూర్తయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నా. ప్రతి తల్లిలాగే నా కుమారుడు కేతన్ మంచి జీవితాన్ని నిర్మించుకోవాలని, పెళ్లి చేసుకుని ఆనందంగా జీవించాలని, మా కళ్ల ముందే వృద్ధుడిగా మారాలని కలలు కన్నాను. కానీ నా చేతులతోనే అతనికి అంత్యక్రియలు నిర్వహించాల్సి వచ్చింది. కేతన్ మరణంతో నా జీవితం శూన్యంగా మారిపోయింది. అతన్ని అత్యంత దారుణంగా హత్య చేశారు. అతనితో పాటే నా ప్రపంచమంతా ముగిసిపోయింది. ఇంట్లో ప్రతి మూల కేతన్‌నే గుర్తు చేస్తోంది. ఒకప్పుడు నవ్వులతో కళకళలాడిన మా ఇల్లు ఇప్పుడు నిశ్శబ్దంగా మారింది. కేతన్ ఇక ఎప్పటికీ తిరిగి రాడనే నిజం ప్రతిరోజూ నన్ను కలచివేస్తోంది. ఈ విషాదం మా కుటుంబాన్ని పూర్తిగా చిన్నాభిన్నం చేసింది. కేతన్ మరణించిన 20 రోజుల్లోనే మనవడి మరణాన్ని తట్టుకోలేక నా మామగారు ప్రాణాలు కోల్పోయారు. దయచేసి కేతన్‌ను మరో కేసు ఫైల్‌లా మార్చేయొద్దు. అతను ఒకరికి కుమారుడు, ఇంకొకరికి మనవడు, మరొకరికి సోదరుడు. కానీ నాకు మాత్రం అతడే నా ప్రపంచం. ప్రతిరోజూ రాత్రి అతడి ఫొటోతో మాట్లాడుతుంటాను. ఒకరోజు నీకు న్యాయం జరిగిందని కేతన్‌కు చెప్పే అవకాశం వస్తుందని ఆశిస్తున్నా' అంటూ ప్రధాని మోదీకి రాఖీ అగర్వాల్ ఈ-మెయిల్ ద్వారా లేఖ పంపారు. కాగా, పుణెకు చెందిన 26 ఏళ్ల రియల్టర్ కేతన్ అగర్వాల్ జూన్ 18న లోహగడ్ కోట సమీపంలోని లోయలో పడిపోయి మృతిచెందాడు. తొలుత పోలీసులు దీనిని ప్రమాదవశాత్తూ జరిగిన మరణంగా కేసు నమోదు చేశారు. అయితే, దర్యాప్తులో ఇది ముందస్తు ప్రణాళిక ప్రకారం జరిగిన హత్యగా తేలింది. పెళ్లి ఇష్టం లేకపోవడంతో సియా గోయల్ తన ప్రియుడు చేతన్ చౌదరితో కేతన్‌ను హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు.




## మాస్ పల్స్ తెలిసింది

అగ్ర హీరోలతో కలసి భారీ చిత్రాల్లో నటిస్తున్నా.. మంగళూరు సోయగం పూజాహెగ్డేకు అదృష్టం కలిసి రావడం లేదు. బాక్సాఫీస్ ఫలితాల పరంగా ఈ భామ కాస్త నిరుత్సాహంగా ఉంది. అయితే అవకాశాలపరంగా ఎలాంటి లోటులేదని, ఈ ఏడాది బ్లాక్‌బస్టర్ హిట్‌తో ముందుకొస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నది. తాజా ఇంటర్వ్యూలో కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకుందీ భామ. కెరీర్ ఆరంభం నుంచి కమర్షియల్ సినిమాల్లో నటించడం వల్ల మాస్ పల్స్‌ని బాగా అర్థం చేసుకున్నానని తెలిపింది. గ్లామర్ రోల్స్ కాస్త బోర్? అనిపించినా.. తన స్క్రీన్?ప్రజెన్స్? చూసి ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నానని ఈ సొగసరి చెప్పుకొచ్చింది. 'ఇప్పుడు గ్లామర్? రోల్స్?పై ఏమాత్రం మక్కువ లేదు. ప్రభావవంతమైన పాత్రలు చేస్తేనే కెరీర్?లో లాంగ్విటీ ఉంటుందనే విషయం అర్థమైంది. ఇక ఇండస్ట్రీలో పోటీ గురించి నేను అస్సలు ఆలోచించను. ప్రతిభ ఉంది కాబట్టే ఇప్పటికీ భారీ చిత్రాల్లో అవకాశాలొస్తున్నాయి. భవిష్యత్తులో నటిగా సవాళ్లను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నా' అని పూజాహెగ్డే పేర్కొన్నది. ఈ భామ దళపతి విజయ్?తో కలిసి నటించిన 'జన నాయగన్?' చిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నది.

## ఎమోషనల్ లవ్ డ్రామా నిలవే



సౌమిత్ పోలాడి హీరోగా నటిస్తూ సాయి కె.వెన్నంతో కలిసి దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'నిలవే'. శ్రేయాసి సేన్ కథానాయిక. రాజ్ అల్లాడ, గిరిధర్‌రావు పోలాడి, సాయి కె.వెన్నం నిర్మాతలు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉన్నది. ప్రేమికుల రోజు కానుకగా ఫిబ్రవరి 13న సినిమాను విడుదల చేయనున్నట్టు మంగళవారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలిపారు. ఎమోషన్స్‌తో కూడిన మ్యూజికల్ లవ్ డ్రామా ఇదని, ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా సినిమా రూపొందుతున్నదని మేకర్స్ తెలిపారు. హర్ష చెముడు, సుప్రియా ఐసోలా, నీవన్ కుమార్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: దిలీప్ కె.కుమార్, సంగీతం: కల్యాణ్ నాయక్, నిర్మాణం: పీవోవీ ఆర్ట్స్ ప్రొడక్షన్స్.

## అవన్నీ అబద్ధాలే

తాజాగా 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రంతో కెరీర్‌లో తొలి విజయాన్ని అందుకున్నది తెలుగమ్మాయి డింపుల్ హయాతి. త్వరలో మరికొన్ని సినిమాలతో ఈ అందాలభామ సందడి చేయనున్నది. ఇదిలావుంటే.. డింపుల్ హయాతి వివాహిత అని, తన భర్త పేరు డేవిడ్ అని ఆ మధ్య వార్తలు వచ్చాయి. ఈ విషయంపై ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు డింపుల్ స్పందిస్తూ, తన పెళ్లి గురించి క్లారిటీ ఇచ్చింది. 'నాకు పెళ్లి అయ్యిందంటూ గతంలో చాలామంది రాశారు. అవన్నీ అబద్ధాలే. నేను అవివాహితను. ఇలాంటి వార్తలు నా కెరీర్‌ని ప్రభావితం చేసే ప్రమాదం ఉంది. అందుకే వివరణ ఇస్తున్నా.' అని చెప్పుకొచ్చింది డింపుల్ హయాతి. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ సమాధానం వైరల్ అవుతున్నది.



## స్లమ్ డాగ్‌లో విభిన్నంగా..

తమిళ అగ్రనటుడు విజయ్ సేతుపతి కథానాయకుడిగా పూరీ జగన్నాథ్ తెరకెక్కిస్తున్న విభిన్న కథాచిత్రం 'స్లమ్ డాగ్'. '33 టెంపుల్ రోడ్' అనేది ఉపశీర్షిక. పూరి కనెక్ట్స్, జెబి మోహన్? పిక్చర్స్ పతాకాలపై పూరీ జగన్నాథ్, చార్మీ కౌర్?, జెబి నారాయణరావు కొండ్రోల్లా నిర్మిస్తున్న ఈ పానిండియా చిత్రం షూటింగ్? పూర్తి చేసుకొని పోస్ట్? ప్రొడక్షన్ దశలో ఉన్నది. కన్నడ అగ్రనటుడు దునియా విజయ్? ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నారు. మంగళవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సినిమాకు చెందిన ఆయన ఫస్ట్?లుక్? పోస్టర్?ని మేకర్స్? విడుదల చేశారు. విభిన్నమైన గెటప్?లో కనిపిస్తున్న దునియా విజయ్?ని ఈ పోస్టర్?లో చూడొచ్చు. ఆయన ఎనర్జిటిక్? ఎక్స్?ప్రెషన్? ఆ పాత్రలోని ఇన్?టెన్షన్ని తెలియజేస్తున్నది.

ఇప్పటివరకూ చేయని భిన్నమైన పాత్రను ఇందులో దునియా విజయ్? చేస్తున్నారని మేకర్స్? తెలిపారు. సంయుక్త మీనన్? కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో టబు కీలక పాత్ర పోషిస్తున్నారు. బ్రహ్మాజీ, వీటీవీ గణేష్?, విజయ్?కుమార్? ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, సమర్పణ: ఛార్మీ కౌర్, నిర్మాణం: పూరీ కనెక్ట్స్.

